ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వత పరిష్కారం కనుగొనండి

విశాలాంధ్ర-పలాస: ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వత పరిష్కారం కనుగొనాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ అన్నారు. శనివారం చత్తీస్ ఘడ్ రాయపూర్ లో జరిగిన ద్వితీయ తెలుగు మహాసభలు రుద్ర మూర్తి నిర్వహణ సారధ్యంలో,బితులసి రావు అధ్యక్షతన జరిగింది . శనివారం జరిగిన సభలో "ఉద్దానం కిడ్నీ విషాదాలు" పుస్తకాన్ని సుప్రీంకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, మండల బుద్ధ ప్రసాద్, గజల్ శ్రీనివాస్, ప్రముఖ సినీనటులు సాయికుమార్, ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ జానపద కళాకారుడు కూర్మారావు సేకరించి ప్రచురించారు. ఉద్దాన కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా శిష్టు మనోజ్ కుమార్, డాక్టర్. కుమార్ నాయక్ , సారె రామారావు, పొట్టి శివకుమార్, రచయిత నిషితాషి, టి కృష్ణమూర్తి నివేదించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట
- జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెలుగు 2.0 కార్యక్రమాన్ని రూపొందించామని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాలు శాఖల మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మెరుగైన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. డ్వాక్రా సంఘాలను స్థాపించి దేశానికే ఆదర్శంగా నిలిచామని, పథకం ద్వారా 25 ఏళ్లుగా మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం లభిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి లు మాట్లాడుతూ, పెన్షన్ ప్రవేశపెట్టింది, ఒంటరి మహిళకు పెన్షన్ తెచ్చింది, మహిళల ఆరోగ్యం కాపాడటం కోసం దీపం పథకం తెచ్చింది తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గృహిణులు తాము హౌస్ వైఫ్ కాదు హౌస్ మేకర్ అని గర్వంగా చెప్పుకోవాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు ప్రోత్సాహకాలు పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. 1674 స్వయం సహాయక సంఘాలకు రూ 111 కోట్ల 51 లక్షల స్త్రీ నిధి రుణాలు పంపిణీతో పాటు మెప్మా ఆధ్వర్యంలో 129 సంఘాలకు రూ.9.72 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు అందజేశారు. దివ్యాంగ బాలికల చదువుకు ప్రోత్సాహకంగా లాప్ టాప్‌లు అందించారు. వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ డిఆర్డిఏ, సెర్ప్, మెప్మా, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, లీడ్ బ్యాంకు ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను పరిశీలించారు. మహిళా డ్రైవర్లకు ఆటోలను అందజేశారు. మహిళా సాధికారతపై అనర్గళంగా మాట్లాడిన జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు గంగమ్మను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, సీపీవో ప్రసన్నలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, డిఆర్డిఏ పీడి కిరణ్ కుమార్, డిఎంహెచ్వో బాలకృష్ణ, బీసీ కార్పొరేషన్ ఈడీ గెద్దమ్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కే.కవిత, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఈ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వంశధార నిర్వాసితులకు తాగునీటి బోర్లు మంజూరు

విశాలాంధ్ర -కొత్తూరు: వంశధార నిర్వాసిత గ్రామమైన మెట్టూరు బిట్ 2 (పాడలి) పంచాయితీ ప్రజల విజ్ఞప్తి మేరకు తాగునీరు కోసం మండల గ్రాంట్ నుండి తాగునీటి బోర్ లను కేటాయించారుఅని. వైస్ ఎంపీపీ లోటుగడ్డ తులసివరప్రసాద్ రావు తెలపారు. కొబ్బరికాయ కొట్టి బోరు పనులు ను ప్రారంభిం చారు . దీంతో అక్కడ నిర్వాసిత గ్రామానికి చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేసివైస్ ఎంపీపీ లోతుగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మెట్టూరు బిట్ 1&2ఎంపిటిసి పొడ్డిని సింహాచలం, పెదకోట ఆదినారాయణ, గవర తిరుపతి రావు, ఇసై ప్రశాంత్ కుమార్, గవర చిట్టి బాబు, గవర దాసు, టంకాల రామారావు, దాసరింకి రమేష్,గవర సుందరనారాయణ,గండివలస రమణ, పెదకోట గోవిందరావు, పొడ్డిని శేషగిరి,బూడిద బంగారి, గూనాపు రాధాకృష్ణ,గవర హరి పోడ్డిని పారి నాయుడు,పొడ్డిని కాంతారావు మొదలగు వారు పాల్గొన్నారు.

మత్స్యకార ఫెడరేషన్ కేరళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు మృతి మత్స్యకార సంఘానికి తీరని లోటు

విశాలాంధ్ర -రణస్థలం: మత్స్యకార ఫెడరేషన్ కేరళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు మృతి మత్స్యకార సంఘానికి తీరని లోటుని శ్రీకాకుళం మత్స్యకార సంఘ కార్యదర్శి చీకటి నరసింహమూర్తి అన్నారు. శనివారం రణస్థలంలో ఆయన మాట్లాడుతూ రాజు మాజీ శాసనసభ్యులుగా, కేరళ అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మన్గా, ఏఐటీయూసీ కేరళ రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారని ఆయన గుర్తు చేశారు. ఆయన మృతి సిపిఐ కి, మత్స్యకారి సంఘానికి తీవ్ర లోటు అని, వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, లక్ష్మి, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా



విశాలాంధ్ర- హిర మండలం/ పాతపట్నం: నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నా నని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదికగ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని 5 మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల ద్వారా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా తమ దృష్టికి వినతుల ద్వారా తీసుకుని వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐదు మండలాల తహసీల్దార్లు,ఎంపీడీఓ లు, ఎంఈఓలు, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-కంచిలి: కంచిలి మండలం ఎంఈఓగా గతంలో విధులు నిర్వహించి జన్నెల బాలకృష్ణ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ వజ్జ మృత్యుంజయరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు తదితరులు శనివారం పరామర్శించారు. ఆ కటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే కేశుపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కామా ప్రధాన్ కుటుంబాన్ని కూడా పరామర్శించి తమ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మద్దు వెంకటరావు, సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, కొనపల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సరియా పల్లి గ్రామానికి పక్కా రహదారి నిర్మించండి

విశాలాంధ్ర -జలుమూరు: సార్వకోట మండల సరిహద్దులోనున్న పాతపట్నం మండలానికి చెందిన పెద్ద సరియాపల్లి గ్రామానికి పక్క రహదారి నిర్మించాలని గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దశాబ్దాల కాలం నుండి నేటికి రహదారి లేకపోవడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. సీనియర్ నేత మాజీ మంత్రి దివంగత లుకలాపు లక్షణ దాస్ స్వగ్రామానికి కిలోమీటర్ దూరంలో ఈ గ్రామం ఉండడం విశేషం. ఆనాటి కాలంలో కూడా ఈ రహదారి నిర్మాణం జరగలేదని అనంతరం దివంగత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పాలించే హరిచంద్రపురం నియోజకవర్గంలో ఈ గ్రామం ఉండేదని అయినా రహదారి నిర్మాణం నేటికి జరగలేదని గ్రామస్తులు పలువురు అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి గ్రామానికి పక్కా రహదారి నిర్మిస్తారని పలువురు కోరుతున్నారు.

సృష్టికి మూలం మహిళ..

విశాలాంధ్ర-కవిటి: మహిళలే సృష్టికి మూలమని కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు అన్నారు. మండ లంలోని బల్లిపుట్టుగలో మహిళ సర్పంచ్, పంచాయ తీలో మహిళా వార్డు మెంబర్లు, సచివాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను, అంగనవాడి, ఆశ, సిఎఫ్ లను మహిళాదినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారికతకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం

మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: మహిళా సాధికారికతకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మహిళలను మహాశక్తిగా, అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా రూపుదిద్దించిన స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యమిస్తూ సంబంధిత నిర్దుష్ట లక్ష్యాలను నిర్దేశించారని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి సాగు పాపం వైసిపిదే ... ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర -నరసన్నపేట: గత ఐదేళ్ళ కాలంలో వైసిపి ప్రభుత్వం గంజాయి సాగును ప్రోత్సాహించి, యువత భవిష్యత్తును సర్వనాశనం చేసిందని, గంజాయి పాపం వైసిపిదేనని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సోమవారం పట్టణంలో గంజాయి మత్తులో ఒక యువకుడు చేసిన హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు గంజాయిపై ఉక్కుపాదం మోపి, ప్రత్యేక చట్టం చేశారన్నారు. రాష్ట్రంలో 90శాతం గంజాయి సాగు, రవాణా అరికట్టి, యువతను మత్తు పదార్థాల నుండి దూరం పెట్టిందని తెలిపారు. అలాగే నరసన్నపేట పట్టణంలో గత ప్రభుత్వ హాయాంలో పోలీసులు రైడ్ జరిపి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన సుమారు 25మంది యువ కులను పట్టుకొని, విచారణ జరిపి, రిమాండ్‌కు పంపించామన్నారు. దీనిని కొందరు గత ప్రభుత్వ నాయకులు రాజకీయం చేస్తుందని విమర్శించారన్నారు. నరసన్నపేట నియోజకవర్గం గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దటంపై కూటమి ప్రభుత్వం, నాయకులు లక్ష్యం పెట్టారన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, బతకల సంతోషి, బోయిన సతీష్, అడపా చంద్రశేఖర్, కింజరాపు రామారావు, బలగ భారతి, గురుగుబిల్లి ఝాన్సీ, గుణుపురం రామలక్ష్మీ, కోరాడ రామచంద్రరావు, సరిపల్లి మధు, వారణాశి మురళీ, దుప్పలపూడి లక్ష్మణ్, బతకల గోపి, బలగ ప్రహర్షకుమార్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ సంస్థ సేవలకు జాతీయస్థాయి అవార్డు

విశాలాంధ్ర-ఆమదాలవలస: గిరిజన ఉత్పత్తిదారులకు విలువ ఆధారిత అభివృ ద్ధికి, జీవన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ అందిస్తున్న ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థకు జాతీయ స్థాయి ప్రథమ బహుమతిని అందించారు. మన్యం సహజ రైతు ఉత్పత్తి ధారుల కంపెనీ కి జాతీయ స్థాయి అవా ర్డు అందుకున్నారు. ఈ ఎస్ ఏ ఎఫ్ ఫౌండేషన్ మరి యు మహిళా దినోత్సవం సంధర్భంగా కేరళ రాష్ట్రం లో త్రిశూర్ భారత్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ కలెక్టివ్ ఎంటర్ప్రైజెస్ అవార్డును ను సతీష్ కె మల్హోత్రా రిజ ర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ మరియు ఈ ఎస్ ఏ ఎఫ్ ఫౌండర్ పాల్ జోసెఫ్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి ని మరియు రూ. 1,00,000/- నగదు బహుమతిని అందించారు. ఈ అవార్డు అందు కోవడానికి ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసి రావు మరియు మన్యం సహజ కంపెనీ సిఈఓ బి శంకర రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కంపెనీ లో చా లా మంది మహిళా రైతులకు వివిధ రకాలు శిక్షణలు అయిన, మరియు అటవీ ఉత్పత్తులు అయిన కొండ చీపుర్లు, పైనా పిల్, సీతాఫలం, పసుపు ద్వారా త యారుచేసిన ఉత్పత్తు,లకు శిక్షణ ఇప్పించి, వస్తు విలువ ఆధారిత అభివృద్ధి వారికి జీవన నైపుణ్యాలు మెరుగు పరచి వారి జీవితాలను మెరుగు పర్చాలనే ఉద్దేశ్యం తో మా కంపెనీ ముందుకు వెళుతుంది ఈ సందర్భంగా వారు తెలిపారు. మా కంపెనీ ఆర్ట్స్ సంస్థ మరియు నాబార్డ్ వారి సహకారం తో మా కంపెనీ ఏర్పాటు చేయడం చేయడం జరిగింది వివరించారు. ఈ అవార్డు రావడానికి ప్రోత్సహించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస వ్యవ సాయ పరిశోధన కేంద్రం ఆముదాలవలస, సీతంపేట వాసన్ మరియు మా ఆదివాసీ రైతులు, ప్రజా ప్రతి నిధులు , యొక్క ప్రోత్సాహంతో ఈ అవార్డు అందు కోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇటువంటి అవార్డులు ద్వారా మరింత బాధ్యత పెరిగిందని హార్ట్ సంస్థ డైరెక్టర్ సన్యాసిరావు తెలిపారు. గిరిజన మహిళల సేవకై వారి ఆర్థిక అభివృద్ధికి నిరం తరం సంస్థ పాటు పడుతుందని తెలిపారు.

అన్ని రంగాలలో మహిళల పురోభివృద్ధి

శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం పట్టణంలోని 80 అడుగుల రోడ్ లో 3కె రన్ అండ్ వాక్ కార్యక్రమంలో జి ఎన్ వి జ్యులరీ సంస్థ ఆధ్వర్యంలో ఉమెన్స్ మెగా ఈవెంట్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాతి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నారని, పురుషులతో పోటీ పడుతున్నారని, రాబోయే రోజుల్లో మహిళలు సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని అన్నారు. మహిళా దినోత్సవము అంటే మహిళలు విజయం కాదని, మహిళలు సమాజానికి మార్గదర్శికులని నిరూపించడమే ఈ ఉత్సవాలు ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా విజేతలుకు బహుమతులు అందజేశారు.

మహిళ లంతా సామాజికంగా ఆర్థికంగా రాణించాలి

ఏపిఎం పైడి కూర్మారావు



విశాలాంధ్ర-మందస: సమాజంలో గల మహి ళలంతా సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా అవగాహన పెంచుకొని రాణించాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు కోరారు. శనివారం స్థానిక మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళలకు అతి ముఖ్యమైన ఆరోగ్యం, పోషణ, జెండర్, తదితర మహిళా హక్కులు, చట్టాలు గురించి అవగా హన కల్పించారు. మండల పరిధిలో బాగా పనిచేసిన మహిళా ఉద్యోగుల ను దుశ్శాలువులతో సత్కరించి పూల బొకేలను అందించారు.కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల సమాఖ్య సిబ్బంది, వి.ఓ.ఏ.లు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం మన సంప్రదాయం

మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: మహిళలను గౌరవించడం సాంప్రదాయమని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మెప్మా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ ఆర్థికంగా రంగంలో రాణించాలని అలాగే సమాజంలో దిక్సూచి గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ పి మోహన్ రావు, టి ఎల్ ఎఫ్ ఓబిలు, ఆర్ పి లు, నగ్మా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి



విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఏపిఎం గొడబ ప్రసాదరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వెలుగు కార్యాలయంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ సిసి హరిప్రియ ఉత్తమ వివో ఏ ఎం సునీత పుష్పగుచ్చం మరియు శాలువ తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కే సావిత్రి చంద్రకళ కళ్యాణి అకౌంటెంట్ మీనా సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల మహిళకు ఘన సన్మానం



విశాలాంధ్ర-సోంపేట: మహిళ హక్కుల కోసం, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తనదైన రీతిలో ముందు వరుసలో ఉండి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ఈ మండలం ఉప్పలాం గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జిల్లా కార్యదర్శి, గ్రామ సంఘ అధ్యక్షురాలు పుక్కళ్ల అరేలమ్మకు మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని వర్గాలకు చెందిన మహిళలు ఘనంగా సన్మానించారు. ఉప్పలాంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముందుగా సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామ సంఘం వీఓఏలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థినిలు కలిసి మహిళలు గూర్చి చర్చించుకున్నారు. అందరం ఐక్యంగా ఉంటూ మన హక్కుల కోసం పోరాడాలని ఆరేలమ్మ పిలుపునిచ్చారు. అప్పుడే మన సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురిని సన్మానించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-రణస్థలం: మండలకేంద్రం వెలుగు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు చిరు సత్కారం చేయడం జరిగింది. మండల ఏపిఎం మాధవి లత కి మండల సంఘం అధ్యక్షులు అనసూయ గొర్ల లక్ష్మి, సీసీలు, సత్యరావు, శ్రీను, రవి, రమేష్, గురు బాల, అకౌంటెంట్ శారద కంప్యూటర్ ఆపరేటర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నింటా రాణిస్తున్నారు

ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రస్తుత ఆధునిక యుగంలో, పోటీ ప్రపంచంలో మహిళలు అన్నింటా ముందుండి రాణిస్తున్నారని ప్రముఖ వైద్యులు,జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని సింహద్వారం సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాజులు, ఇతర అలంకార సామగ్రిని డాక్టర్ దానేటి శ్రీధర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో ప్రయోగాల నుంచి సముద్రంలో ఈత కొట్టే వరకు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని ఇది శుభపరిణామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. మహిళలు.. మహారాణిలు.. ఈ మాట అక్షర సత్యం అని పట్టుపట్టారా సాధిస్తారని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని డాక్టర్ శ్రీధర్ కొనియాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ ఆర్ దిలీప్, నర్సింగ్ సూపర్ ఇండెంట్ చంద్రకళ, పొన్నాడ శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన కుటుంబానికి మహిళలే మూలం

విశాలాంధ్ర-సోంపేట: ఆరోగ్యవంతమైన కుటుంబానికి ఆ ఇంటి మహిళే మూలమని ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపతిరావు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ మండలం బారువ గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయం ఆవరణలో బీన ఢిల్లీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం కుటుంబం కోసం శ్రమిస్తూ కుటుంబ ఆదాయం కోసం పనిచేస్తూ ఎనలేని పాత్ర పోషిస్తున్న మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఢిల్లీరావు మాట్లాడుతూ లింగబేధం లేకుండా అందరికీ సమాన వేతనాలు చెల్లించాలని చట్టాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి మహిళా సంఘాలప్రతినిధులు హాజరయ్యారు. తామాడ అరుణ, ఇరోతు రోహిణి, గేదెల పద్మావతి, గేదెల విజయలక్ష్మి, తులసి, బిసి నాయకులు గేదెల దేవరాజు, యాదవరావు, ఇరోతు శ్రీనివాసరావు, ఇంటివెనుక యుగంధర్, గందు కృష్ణమూర్తి, బీన రాజేశ్వరి, దుద్ది భానుమ్మ, తోట సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్టీయు జిల్లా నాయకులు ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయు జిల్లా మహిళా కార్యదర్శి పి.వసంత కుమారి అధ్యక్షత వహించారు. పార్వతిపురం మన్యం జిల్లా మహిళా కార్యదర్శి బి.ఇందిర ప్రత్యేక అతిథిగా వచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళా కార్యదర్శి పి.వసంతకుమారి ఆధునిక సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చక్కగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వాలు మహిళా సాధికారతకు బాగా దోహదపడుతున్నాయని మున్ముందు మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావడానికి ఇంకా కృషి చేయవలసిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం మన్యం జిల్లా మహిళా కార్యదర్శి బి.ఇందిర మాట్లాడుతూ ఎన్నో అంశాల్లో మహిళలు అగ్రప్రదాన నిలుస్తున్నారని ఇంకా మహిళలు పురోగతికి రావడానికి ఈ సమాజం ముందుకు రావాలని తమకు వెన్నుదన్నుగా నిలిస్తే ఇంకా అద్భుత అద్భుతాలు సృష్టించే శక్తి స్త్రీకి ఉందని తెలియజేశారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి మహిళా కార్యదర్శిలు మహిళా ఉపాధ్యాయులు పాల్గొని స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. జిల్లా మహిళా కన్వీనర్ డి.వాసవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగు బెల్లి రమణ మాట్లాడారు. అనంతరం మహిళా కార్యదర్శి పి. వసంత కుమారి అందరికీ దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, సి.హెచ్ రామారావు, డి.వాసవి, జి.శ్రీను, రమేష్ చంద్ర మహిళా ఉపాధ్యాయునిలు నాగేశ్వరి, కె. జ్యోతి,కె.సునీత, శారద, అంబిక, డి.సునీత, జయమ్మ, జి రమాకుమారి, కృష్ణవేణి, సంతోష కుమారి, రుక్మిణి,సుధారాణి సూర్యప్రభ, లక్ష్మి, పి.కవిత పాల్గొన్నారు.

మహిళలకు మరింత స్వేచ్ఛ నివ్వాలి

వనిత స్టార్ వాకర్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గేదెల లక్ష్మి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మహిళలుకు మరింత స్వేచ్ఛ నివ్వాలని వనిత స్టార్ వాకార్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గేదెల లక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక గరిమెళ్ల ప్రెస్ క్లబ్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఇస్కఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికి సమాజంలో మహిళ ల పట్ల చులకనగా చూస్తున్నారని ఈ దృక్పధం మారాలని ఆమె అన్నారు. ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నరసింహులు మాట్లాడు తూ మహిళలును వంటింట్లో కుందేలు లాగానే చూస్తున్నారని పురుషుల్లో మార్పు రావాలని కోరారు. మహిళ లు వకరిపై ఆధార పడకుండా స్వయంకృషి తో ఎదగాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో పనిచేసిన మహిళలకు జ్ఞాపికతో సత్కరించారు. ఇకార్యక్రమంలో ఆశా వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఆదిలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగిని మాధురి,ఏ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు తిరుపతి రావు, ఇస్కఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు ఎం. వి. మల్లేశ్వరరావు, నాగభూషణరావు, కళ్యాణ్ చక్రవర్తి, భారతి రమేష్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా శ్రీకాకుళం పట్టణానికి చెందిన దివంగత ప్రముఖ లలిత సంగీత కళాకారులు బందారు చిట్టిబాబు కి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలిపారు.

విశాలాంధ్ర
పేజీ : 2
శ్రీకాకుళం
ఆదివారం 9, మార్చి 2025

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మహిళాలు అన్ని రంగాలలో రానిం చాలని అప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందని స్థానిక శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు శనివారం మండలంలో కమ్మ సిగడం శ్రీ మహాలక్ష్మి తల్లి ఆలయ ఆవరణలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు (ఎమ్ సీతాలక్ష్మిని)తో పాటు మరికొంత మంది మహిళా లకు ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడు కుదిటి ఈశ్వరరావు సతీమణి రజనీ దంప తులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావు దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో మహిళా లు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమం నుండి ఉద్భవించింది..అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పలాస : కార్మిక ఉద్యమం నుండి అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఉద్భవించిందని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు కామ్రేడ్ పోతనపల్లి సుందరమ్మ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని, దీనిని ఐక్యరాజ్యసమితి గుర్తించి, ఏటా నిర్వహిస్తుందన్నారు. దీని పుట్టుకకు బీజాలు 1908 లో పద్దాయని. తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో అనేక వేల మంది మహిళలు ప్రదర్శన చేశారని మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909లో జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించిందని తెలిపారు ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన కార్ల జెట్కిన్ అనే ఒక మహిళ కోపెన్ హెగిన్ నగరంలో 1910 లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్స్ సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారని 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100ల మంది మహిళా ప్రతినిధులు కార్ల జట్కిన్ ప్రతిపాదించిన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం తొలిసారిగా 1911 ఆస్ట్రేలియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారని ఆ రోజు నుంచి ఈరోజు వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటూ వస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.స్కీమ్ వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని, భూమి లేని నిరుపేదలకు భూమి, ఇళ్లు లేని వారికి ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు 600 రూపాయలు కనీస వేతనం అందించి సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని,మహిళలపై అణచివేత, అత్యా చారాలకు వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనం, సమాన హక్కులకు సమాన అవకాశాల కోసం పోరాడుదామన్నారు.కూటమి ప్రభుత్వం మహిళ కిచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలిని డిమాండ్ చేశారు.

బల్ల కుటుంబీకుల ఆస్తుల వివాదం కోర్టులో ఉంది..

అధికారులు ఒత్తిళ్లకు లొంగితే చర్యలు తప్పవు

బల్ల శ్రీనివాసరావు హెచ్చరిక

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన బల్ల నర్సింహమూర్తి ఆస్తుల వివాదం సొంపేట కోర్టులో ఓఎస్ నెం 15/2015గా కేసు నడుస్తుందని ఈ ఆస్తులపై తాము స్టేటస్ కో కూడా తెచ్చుకోవడం జరిగిందని, ఈ భూములపై అధికారులు ఎవరి ఒత్తిళ్లకు లొంగి తప్పుడు ధ్రువపత్రాలు అందించిన తాము ఆయా అధికారులపై కోర్టులో కేసులు వేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని బల్ల నరసింహమూర్తి వారసుడు బల్ల శ్రీనివాసరావు హెచ్చరించారు.శనివారం కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్తులు, వారి కుటుంభీకులు వివరాలు వెల్లడించారు. బల్ల నరసింహమూర్తి రెండవ భార్య కుమారుడుగా తాను ఉన్నానని నా తండ్రి నర్సింహమూర్తి ఎక్కువుగా మా ఇంటి వద్దనే ఉండేవారని రేషన్ కార్డు కూడా మా తల్లితో కలిసే ఉందన్నారు. ఆయన మృతి చెందిన తరువాత ఆయన బీరువా శుభ్రపరిచే సమయంలో ఆయన స్వహస్తాలతో రాసిన వీలునామా తమకు దొరికిందన్నారు. ఆ వీలునామాలో ఆయనకు పురుషోత్తనురం రెవెన్యూ పరిధిలోని 25/2, 42, 54/2, 90 వివిధ సర్వే నెంబర్లులో ఉన్న ఆస్తులు ఆయన మెదటి భార్యకు ఉన్న ఐదుగురు కుమారులుకు ఐదు వాటాలతో పాటు రెండవ భార్య కుమారుడు అయిన నాకు ఒక వాటా, ఆయనకు ఒక వాటా, ఆయన మరణాంతరం ఆయనకు ఉన్న ఇద్దరు భార్యలకు ఒక వాటా చెందినట్లు వీలునామా రాసి రిజిస్ట్రేషన్ కూడా చేయించారన్నారు. ఇది చూసిన తరువాత నాకు 1.5 శాతం ఆస్తులు రావాల్సి ఉండగా తాము కోర్టులో కేసు వేసి స్టేటస్ లో తెచ్చుకోవడం జరిగిందన్నారు. అయితే ఇటీవల మున్సిపల్ చైర్మన్ అధికారులకు వత్తిడి చేసి తమ సోదరులకు అనుకూలంగా పత్రాలు తయారుచేయించుకున్నట్లు నాకు తెలిసిందన్నారు. గతంలో ఆ ఆస్తులకు సంబంధించి కొంత మంది రిజిస్ట్రేషన్లు చేయించుకోగా వారికి కూడా నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అందువల్ల ఈ ఆస్తులపై అధికారులు వత్తిళ్లకు, బెదిరింపులకు భయపడి ఎటువంటి పత్రాలు ఎవరికీ ఇవ్వవద్దని, అదే విదంగా ప్రజలు ఈ ఆస్తులు క్రయవిక్రయాలు చేయవద్దని అలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి : ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర - కవిటి : నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంతో మహిళలు అన్ని రంగాలలో ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కవిటి మహిళ సమైక్యలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులకు,సిబ్బందికి సాలువాతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు. కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయ రంగాలలో మంచి ప్రాధాన్య లభిస్తుందని తెలిపారు.ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్న సంకల్పంతో అందరూ సమిష్టిగా పనిచేసి మహిళల అభివృద్ధికి తోడ్పడాలని ప్రతి గ్రామ సంఘంలో ఉన్న అందరూ సమన్వాయంతో కలిసిమెలసి మహిళకు గుర్తింపు తీసుకొచ్చే విధంగా నారీ శక్తి మనులని మనం నిరూపించుకోవాలని ఆక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం గోవింద్, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్,ఐ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుల్లట.రాజు, ప్రగడ మని బాబు, పి.హరినాథ్, మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు సుమన, అకౌంటెంట్ పూడి సుహాసిని, కంప్యూటర్ ఆపరేటర్ కుసుమ,సీసీలు, సిఎఫ్లు, ఎఫ్పిఓ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో... మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు బి. అరుణ కుమారి, టి.రాధిక, జ్యోతి కుమారి, పద్మిని లకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి మల్లేశ్వరరావు మాట్లాడుతూ సృష్టిలో ప్రథమ స్థానం మహిళలదని,అమ్మను మించినది వేరొకరు సృష్టిలో లేరని వారి స్థానం ఎప్పుడూ గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరావు, వెంకట్రావు, వాసుదేవరావు, గిరిబాబు, భగవతి కృష్ణ శర్మ, జయకృష్ణ, నాయుడు, ఏకాంబర శర్మ, ఎస్.ఎం.సి చైర్మన్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రణస్థలం : రణస్థలం గ్రామం లో శనివారం హెల్పింగ్ హాండ్స్ రణస్థలం ఆధ్వర్యం లో గ్రామం లో బస్ షెల్టర్ దగ్గర చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. త్రాగునీరు మరియు మజ్జిగ ఏర్పాటు చేయటం జరిగింది వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకుని వేసవి కాలం అంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రజలు సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమం కొనసాగించటం జరుగుతుంది అని హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తెలియచేశారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపల్లి పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ

విశాలాంధ్ర - మందస : మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బడియా కామరాజు ప్రస్తుతం శ్రీకాకుళంలో వాణిజ్య పన్నుల విభాగం (జీయస్టీ)లో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన స్థానిక ఉన్నత పాఠశాలకు 22,000 రూపాయలు విలువ గల ఇన్వర్టర్ మరియు బ్యాటరీ ని వితరణగా అందజేశారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతుల నిర్వహణ దృష్ట్యా వారిని సంప్రదించిన రెండు రోజుల్లోనే వితరణ చేయడం చాలా గొప్ప విషయం అని ప్రధానోపాధ్యాయులు యస్ గణేశ్వర రావు ఆనందం వ్యక్తం చేశారు. కామరాజు ఇదే ప్రాంగణలో ఉన్న ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి వరకు చదువుకున్నారు. డెప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బడియా కామరాజు సతీమణి బి. శ్రీదేవి లు శనివారం పాఠశాలను సందర్శించి కొద్ది రోజుల్లో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవతరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ,వారికి సంబంధించి కెరీర్ గైడెన్స్ అంశాలను కూడా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో దాత తల్లి బి. కమలమ్మ, రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తెప్ప. పాండు రగారావు, గణిత ఉపాధ్యాయులు గవ్వ. భీమారావు మరియు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయ భవనము లేక ఇబ్బంది పడుతున్న సిబ్బంది

విశాలాంధ్ర - జలుమూరు : మండలం నగరికటకం గ్రామంలో సచివాలయం భవనం లేక పాత పంచాయతీ కార్యాలయంలో సచివాలయ కార్యక్రమాలు జరుగుతున్నందున సిబ్బంది అనేక ఇబ్బంది పడుతున్నారని పలువురు అంటున్నారు. మూడు సంవత్సరాల క్రితం నరసన్నపేట శాసనసభ్యులు నాటి మంత్రి ధర్మాన కృష్ణదాస్ సచివాలయ భవనానికి శంకుస్థాపన చేశారు ప్రస్తుతం ఆ భవనం నిర్మాణం పూర్తికాక పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో సచి వాలయ కార్యక్రమాలు నడుస్తుంది దీనివల నసిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఫొటోకాల్ ఉల్లంఘిస్తారా..ప్రజా ప్రతినిధులు అంటే అంత చులకనా..

విశాలాంధ్ర - పలాస : పలాస మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు యదేచ్ఛగా ఫొటోకాల్ ఉల్లంఘిస్తున్నారని, ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు, అధికార పార్టీ నాయకులకు అంత చులకనా అని మండల ప్రత్యేక అహ్వానితులు ఉంగ సాయిక్రిష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. పలాస మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో జరుగుతున్న శంకుస్థానలకు కాని ప్రారంబోత్స వాలకు కాని ప్రజాప్రతినిధులకు పిలవ కుండా ఫొటోకాల్ ఉల్లంఘిస్తున్నారని, ప్రజల డబ్బులతోనే ఏ ప్రభుత్వం అయినా అభివృద్ధి పనులు చేపడు తుందని అటువంటిది ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు పిలవకుండా ఎందుకు అవమానిస్తున్నారని ప్రశ్నించారు. ఇదే పద్దతి మరో మారు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు మాట్లాడుతూ నేటికి దాన్యం కొనుగోలు జరగడం లేదని వాటి పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా, మిగులు రెండు వేల క్వింటాలు తప్పని సరిగా కొనుగోలు జరుగు తుందని వ్యవసాయాధికారి పోలారావు సమాదానం చెప్పారు. కొన్ని గ్రామాలలో జలజీవన్ మిషన్ పైప్ లైన్లు పనుల ప్లాట్ ఫారంలు పూర్తి స్థాయిలో జరగలేదని కాంట్రాక్టర్లు వీటిని ఎప్పుడు పూర్తి చేస్తారని టెండర్ ఆధారంగా ఎస్టిమేషన్ కు అనుకూలంగా పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు పంచాయితీ నిధులు వాడాలని చెప్పడం సరికాదని చినంచల ఎంపిటిసి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. ఎస్టిమేషన్ అధారంగా కాంట్రాక్టర్ ద్వారా పనులు పూర్తి చేస్తామని ఆర్ డబ్లూఎస్ ఎఇ ధనుంజయరావు సమాదానం చెప్పారు. రేవెన్యూ డిటి సునంద మాట్లాడుతూ డాక్యుమెంట్స్ లేని భూములు కేవలం రీ సర్వేలోనే సరిచేయగలమని, రెవెన్యూ సదస్సులో సరిచేయ లేమని అన్నారు. దీనిపై బొడ్డపాడు సర్పంచ్ తామాడ మధన్ మాట్లాడుతూ ఉద్దానంలో చాలా మందికి డాక్యుమెంట్లు లేవని మీరు రెవెన్యూ సదస్సులో సరిచేయక పోతే సదస్సులు పెట్టి ప్రజల వద్దకే పాలన అంటే గత పాలకులకు తిట్టించడం ఎందుకని సదస్సులు పెట్టడం ఆపేయాలన్నారు. రెంటికోట సర్పంచ్ శాసనపురి తిరుమలరావు మాట్లాడుతూ రెంటికోటలో పైప్ లైన్ పనులు పూర్తికాలేదని, ట్యాంకర్లు శిధిలావస్థకు చేరుకున్న కొత్తవి నిర్మించడం లేదని అన్నారు. అదే విదంగా గ్రామసభలలో అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మాణాలకు తమకు పిలిచి మంజూరు అయిన పనులు వివరాలు తమకు చెప్పడం లేదని ఇది సరైన పద్దతి కాదని హెచ్చరించారు. అనంతరం మహిళాదినోత్సవం సందర్భంగా డిటి సునంద, మహిళా జర్నలిస్ట్ మేఘనకు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.వసంత కుమార్, ఇఓఆర్డి ఎం.వైకుంఠరావు, ఎంఇఓ శ్రీనివాసరావు, సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'ప్రజా వారధి'కి విశేష స్పందన

స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజల యొక్క వినతుల స్వీకరణ కోసం నిర్వహించిన లిప్రజా వారధిలి కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన పిర్యాదు దారుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించడం జరిగింది. నాలుగు మండలాల నుంచి విచ్చేసిన అర్జీ దారులతో ,నాయకులు, కార్యకర్తలతో క్యాంప్ కార్యాలయం కిక్కిరిసి పోయింది. సుమారు 400 అర్జీలు వచ్చినట్లు గ్రీవెన్స్ నమోదు అధికారులు తెలియజేశారు. ముఖ్యంగా రెవిన్యూ, మండల పరిషత్ అధికారులకు సంబందించిన పెన్షన్, హౌసింగ్ వంటి పలు అంశాల పై ఆర్జీలు వచ్చినట్లు తెలియపరిచారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి!

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపట : మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ మహిళల్లో నైపుణ్యాభివృద్ధిని పెంచటం, సాంకేతికత వినియోగం, నూతన ఆవిష్కరణలు ద్వారా ఆర్థికంగా వృద్ధి సాధిస్తారని తెలిపారు. సంపాదనలో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు మహిళలకే అందచేయటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం దీపం-2 క్రింద ఏడాదికి 3సిలండర్లు ఇచ్చి, మహిళలపై భారాన్ని మరింత తగ్గిస్తున్నామని అన్నారు. అంతేకాక బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు అందించి, స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడంతో మహిళలకు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు, బతకల సంతోషి, బలగ భారతి, పుచ్చల కల్పన, గురుగుబిల్లి ఝాన్సీ, గుణుపురం రామలక్ష్మీ, భూలక్ష్మీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గున్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో కలివరపుపేట వీధి శివార్లో ఈనెల 3వ తేదీన వృద్ధురాలు, గున్నమ్మ హత్య విషయం పాఠకులకు తెలిసిందే. శనివారం స్థానిక బొంతల వీధిలో ఉంటున్న మృతురాలు, గున్నమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యకు పాల్పడిన వ్యక్తులు ఎవరైనా వారిని చట్టపరంగా పట్టుకొని, నిందితులుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గున్నమ్మ కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సి.ఐ, జే.శ్రీనివాసరావు, ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం తాళ్లభద్ర గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి శనివారం విచ్చేసిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు ఆలయ కమిటీతో పాటు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పండితుల వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థితికి చేరుకోవాలి

- పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి
- ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు
- పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పదోతరగతి పరీక్షలకు ఈ నెల 15న హాజరయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సామాజిక, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు పరీక్ష సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవితకు పదో తరగతి పునాది వంటిదన్నారు. ఇక్కడ ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. మంచి మార్కులతో ఉత్తమ లక్ష్యాలను సాధించి మీమీ తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు పిల్లలకు అందించారు. ప్రతీ ఏటా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం ఆనవాయితీగా వస్తోందని, అదే మాదిరిగా ఈ ఏడాది కూడా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేస్తామని వివరించారు. సూర శ్రీనివాసరావు చేస్తున్న సేవ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలువుతున్నారు.

ఎంఎన్ఆర్ యువసేన అండగా యువతి వివాహం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం మాకన్నపురం గ్రామంలో ఎంఎన్ఆర్ యువసేన అండగా నిలవడంతో ఓ నిరుపేద మహిళకు వివాహం జరిపించిన సంఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే నిరుపేద కుటుంబానికి చెందిన బట్టి అనిత వివాహం నిశ్చయమైనప్పటికీ తల్లిదండ్రుల పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడం, వివాహానికి ఆర్థిక సమస్యలు ఎదురు కావడంతో ఏమీ చేయాలో తెలియని పరిస్థితుల్లో అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత, గ్రామ సర్పంచ్ మద్దిల నాగేశ్వరరావు పేరు మీదుగా నెలకొల్పిన ఎంఎస్ఆర్ యువసేన యువతి వివాహానికి ముందుకొచ్చింది. నాగేశ్వరరావు సహకారంతో యువకుల సహాయంతో రూ.50 వేల రూపాయలు ఏర్పాటు చేసి పెళ్లి కుటుంబానికి అందజేశారు. ఇటువంటి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎంఎన్ఆర్ యువసేనను గ్రామస్తులందరూ అభినందించారు. ఆపదలో ఆదుకునేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉన్న స్థానిక సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు సేవా భావం పట్ల ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావుతో పాటు వైస్‌సర్పంచ్ నల్ల శ్యామలరావు, మల్లా కోదండరావు, ఉలాల హరికృష్ణ, బదకల దీర్ఘారావు, మద్దు కోదండరావు, బదకల వల్లభరావు, భువనేశ్వరరావు, చిరంజీవి, ఉలాల ఉమాపతి, వెంకటేష్, బదకల కేశవరావు, తదితరులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో నూతన మందిరం నిర్మాణం ఎంతైనా అవసరం

శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రమైన హిరమండలం దేవరశెట్టి వీధిలో శ్రీ సత్యసాయి నూతన మందిర నిర్మాణము కొరకు భూమి పూజ మహోత్సవం శనివారం శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మందిర నిర్మాణము భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు నవంబర్ మొదటి వారం నాటికిపూర్తి అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, నిర్మాణము పూర్తయిన వెంటనే ఫిజియోథెరపీ సెంటర్, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రమును, క్యారీజుల ద్వారా అర్హులైన వారికి ఆహారాన్ని అందజేయడం, యోగ సెంటర్, ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్య సంబంధమైన ల్యాబ్ లను ఏర్పాటు చేయనున్నామని మందిర నిర్మాణ సేవలో ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన అన్నారు. నూతన మందిర నిర్మాణము కొరకు రాజాం పట్టణానికి చెందిన కె. చంద్రకళ తన భర్త గోపాలరావు మాస్టారు జ్ఞాపకార్థం1 లక్ష రూపాయలు విరాళాన్ని, ప్రేమ సాయి వృద్ధాశ్రమానికి చెందిన రామలక్ష్మి మందిర నిర్మాణ నిమిత్తం లక్ష రూపాయలు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్ర రావు, హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు ఎ అబ్బాయి, గౌరవ అధ్యక్షులు ఏవి సురేష్, సాంకేతిక సలహాదారులు ఎస్ సాయిబాబా, సెక్రెటరీ ఏపీ బుచ్చబ్బాయి, జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, మందిర కన్వీనర్ ఊన్న వెంకటరమణ, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రామానుజాచార్యులు

ఏపీటీఎఫ్ నేత ఎమ్మెల్సీ రఘువర్మ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉపాధ్యాయ రంగంలో అంకితభావంతో పని చేస్తూ ఇటు కుటుంబ అభ్యున్నతికి, అటు విద్యా రంగం అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి తమ్మినేని సీతారామానుజాచార్యులు అని ఏపీటీఎఫ్ రాష్ట్ర నేత, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. సీతారామా నుజాచార్యుల సంతాప సభ పట్టణంలోని ఆయన నివాసం వద్ద శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘువర్మతో పాటు విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.సర స్వతి, జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యా రంగానికి తన ఉద్యోగ కాలంలో ఎనలేని సేవలు అందించిన రామానుజాచార్యులు ఇటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఏపీటీఎఫ్‌లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆమదాలవలసలో ఏపీ టీఎఫ్ బలోపేతానికి తన వంతు నిరంతరం పాటు పడ్డారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ఏపీటీఎఫ్ అంకితభావంతో పని చేస్తుందని అన్నారు. విద్య, ఉ ద్యోగ రంగ సమస్యల పరిష్కారంలో తన పదవీ కాలం లో అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ఐక్యంగా ముందుకు సాగు దామన్నారు. సభలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూన సుందరరావు, బొడ్డేపల్లి మోహన రావు, బొడ్డేపల్లి జనార్ధనరావు, చంద్రమౌళి, బుడు మూరు గోవిందరావు, తమ్మినేని అమరవాణి, బొడ్డే పల్లి జోగారావు, చంద్రశేఖర్, వైద్యులు టీవీవీవీఎస్ ప్రసాద్, పొన్నాడ జ్యోతిర్మయితో పాటు సువ్వారి రమణమూర్తి, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధి వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో రెండవ రోజు కొనసాగుతున్న టెక్ ఫెస్ట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్(టెక్నివర్స్ 2క 25) జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ రెండవ రోజు డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచార్య కొక్కిరాల వెంకట ధన బాలాజీ, పరిపాలనా అధికారి ముని రామ కృష్ణ, డీన్ మోహన కృష్ణ చౌదరి స్టాల్స్ ని సంద ర్శించారు. ఈ టెక్ని వర్స్ లో ఐఐటి గువహతి, ఐఐటి తిరుపతి, ఐఐటి హైదారాబాద్, ఐఐటి మద్రాస్, ఐఐటి జోధ్పూర్, ఐఐ టి భువనేశ్వర్, ఇస్రో నుంచి ఎన్ఐటి నాగపూర్ ప్రొఫెసర్లు లెక్చర్స్ ఏఐ మీద, సెన్సార్ మీద, హైడ్రాలజీ మీద, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హై టెంపరేచర్ అల్లాయ్స్ మీద, విఎల్ఎస్ఐ, పవర్ ఎలక్ట్రానిక్స్ మీద, ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ టెక్ని వెర్స్ లో డిపార్టుమెంటల్ వర్క్ షాప్స్, టెక్నికల్ క్విజ్, రోబోటిక్స్, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఇలా 50 పైబడి ఈవెంట్స్ జరుగాయి. ఈ టెక్నివెర్స్ కి కన్వీనర్ డీన్ వెల్ఫేర్ గేదల రవి, మ కొ కన్వీనర్ సివిల్ విభాగపతి సి హెచ్ తేజ కిరణ్ ఉన్నారు. సెషన్‌ను ఐఐటి గువాహటి నుండి ప్రొఫెసర్ విజయ సరథితో కలిసి నిర్వహించగా, ఆయన "క్రికెట్ టెక్స్ట్ వ్యాఖ్యానాన్ని ఉపయోగించి ఆటగాళ్ల వ్యూహాలను మెషిన్ లెర్నింగ్ సహాయంతో అర్థం చేసుకోవడం" అనే అంశంపై వివరణాత్మకమైన ఉపన్యాసాన్ని అందించారు. ఇది రియల్ టైమ్ క్రికెట్ అనలిటిక్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్లు వంటి ప్రాముఖ్యత వలన ఈ సెషన్‌కు విద్యార్థుల నుండి విశేషమైన స్పందన లభించింది.

మాతృమూర్తికి మించిన దైవం లేదు

విశాలాంధ్ర - కవిటి : సృష్టిలో మాతృమూర్తికి మించిన దైవం మరొకరు లేరని కవిటి సీహెచ్సీ సూపరెండెంటు పైడి రాంజీ అన్నారు. ఈ మేరకు శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా కవిటి సీహెచ్సీలో మహిళా వైద్యురాలు సంపతి రావు హేమలత,హెడ్ నర్సు కళావతి,మహిళ సిబ్బందికి కవిటి ఉషోదయ యువజన సంఘం, హాస్పిటల్ అభివృద్ధి కమిటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సభ్యులు పాండవ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఆరంగి.రాజు,సత్యన్నారాయణ, బి.రవి, జన్నెల లోకనాధం,పి. వెంకట్రావు, మోహనరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 3
ఆదివారం 9, మార్చి, 2025

ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర -టెక్కలి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జర్జన రాంజీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల వసతి గృహ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ అన్ని దానాలు కంటే అవయవాల దానం అతి ముఖ్యమని, ప్రతి ఒక్కరు కూడా అవయవాల దానం పైన అవగాహన కలిగి అవయ దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్షులు రాంజీ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులకి సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అంటూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేయాలని అన్ని రంగాలతో పాటు చట్టసభలలో కూడా 33శాతం రిజర్వేషన్ కల్పించారని, అదేవిధంగా మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో కూడా మహిళలు ముందుకు దూసుకు వెళ్లాలని తెలియజేశారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు అన్ని నైపుణ్య వృత్తుల్లో శిక్షణ కలిగి ఉండాలని తెలిపారు. ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జర్జీ పరమేశ్వర రావు మాట్లాడుతూ నేటి మహిళలు వీరవనితలను ఆదర్శంగా తీసుకొని ధర్య సహసాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాసనపూరి శీను, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఉమాబాబు, బిజెపి సీనియర్ నాయకులు నెటింటి రాజారావు, బీజేపీ మహిళా నాయకులు వసతిగృహ వార్డెన్ విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ సాధికారకతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఎల్వీఆర్ అకడమిక్ డైరక్టర్, జగన్నాధరావు

విశాలాంధ్ర -నరసన్నపేట: స్త్రీ సాధికారకతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎల్వీఆర్ డిగ్రీ కళాశాల అకడమిక్ డైరక్టర్, జి. వి. జగన్నాధ రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులను కళాశాల మేనేజ్‌మెంట్ శాలువా కప్పి, జ్ఞాపికలు అందచేసి, సన్మానం చేశారు. ఈ సంధర్భంగా అకడమిక్ డైరక్టర్, జగన్నాధరావు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

బిబికే హై స్కూల్ ఆవరణలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండలం అద్దపనస గ్రామంలో బి వి కే హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు పాఠశాల వ్యవస్థాపకులు జే పున్నాయ మాస్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పున్నయ్యాయ మాస్టర్ మాట్లాడుతూ దేశానికి కుటుంబానికి మహిళలు ఎంతో కృషి చేస్తూ ముందుకు నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు. పలువురు సన్మానం కార్యక్రమం అనంతరం మహిళా సాధికారత పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ సాధికారతే లక్ష్యంగా సాగిన అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-టెక్కలి: మహిళ సాధికారతే లక్ష్యంగా టెక్కలి పోలీసులు ఆధ్వర్యంలో ఘనంగా సాగిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆదేశాలు మేరకు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ కార్యాలయం నుంచి మహిళ పోలీసు సిబ్బందితో అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయం నుండి ఇంద్రగాంధీ, అంబేద్కర్ జంక్షన్ కూడాలి మీదుగా సాగి మానవహారంగా ఏర్పడి మహిళా సాధికారత, చైతన్యం, ప్రగతి తదితర అంశాలపై జై జై పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చిన్నారులు భద్రతకు పోలీసు యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పోలీస్ సేవలను మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాము, ఎస్సే టు రఘురాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళను గౌరవించడమే దేశ గౌరవం : డాక్టర్ కొంచాడ

విశాలాంధ్ర -టెక్కలి: మహిళను గౌరవించడం ద్వారా దేశాన్ని గౌరవించి నట్లవుతుందని టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు అన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా ఐతమ్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతీయ దేవుళ్ళు వారి భార్యలను శక్తిగా ఆరాదించారని, పరమేశ్వరుడు తన శరీరంలో సగభాగం పార్వతికి ఇచ్చారని అన్నారు. ప్రతీ పురుషుని విజయానికి మహిళ ప్రోత్సాహం కారణమని తెలిపారు. స్త్రీ - పురుషులు ఒకరికొకరు గౌరవించుకుంటూ కుటుంబాన్ని నిర్వహించిన నాడు ఆ కుటుంబమే ఒక ఆనందమయంగా మారిపోతుందన్నారు. అదునాతన కాలంలో శ్రీలంకా అధ్యక్షురాలు సిరామావో బండారే నాయకే, ఇందిరా గాంధీ, క్వీన్ ఎలిజిబెత్ వంటి వారు వారి వారి దేశాలను సమర్దవంతంగా పరిపాలించారన్నారు. నేడు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, యుద్ధరంగంలో, అంతరిక్షంలో ఇలా ప్రతీ రంగంలో ప్రత్యేక ప్రతిభను కనపరుస్తున్నారని పేర్కొన్నారు. కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు, ఐతమ్ వైస్ ప్రెసిడెంట్ వైశ్యరాజు సుధాప్రియా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాస రావులు మహిళాదినోత్సవ ఆవస్యకతను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇస్తున్న ప్రోత్సహకాలతో పాటు వారి రక్షణలకు, హక్కులకు చేస్తున్న చట్టాలు, విద్యా, ఉపాది అవకాశాలకు చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ జి.వాసంతిని సత్కరించారు. ఈ సమావేశంలో ఐతమ్ మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

లోక్అదాలత్‌లో 47 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర -సోంపేట: సోంపేటలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 47 కేసులు పరిష్కారం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి పి.పర్వేష్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు బెంచ్‌లను ఏర్పాటు చేసి వివిధ కేసులను పరిష్కారం చేశారు. వీటిలో మూడు సివిల్ దావాలు, ఒక ఈపీ, ఒక హెచ్ఎంఓపి, 17 ఎక్సైజ్ కేసులు, 24 బిఎన్ఎస్ కేసులు, ఒక బ్యాంక్ కేసును పరిష్కరించారు. ఎక్సైజ్ కేసుల ద్వారా లక్షా 3వేల 320 రూపాయలు వసూలు చేశారు.

లోక్అదాలత్ లో 184 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర -టెక్కలి: మండల కేంద్రంలో స్థానిక కోర్ట్ ఆవరణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 184 కేసులు పరిష్కారమయ్యాయని ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రెండు బెంచ్ లు ఏర్పాటు చేశామని మొదటి బ్రాంచ్ కి ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించుగా, రెండో బ్రాంచ్ కి ఫుల్ అడిషనల్ చార్జి జూనియర్ సివిల్ జడ్జి డి.శ్రీభరణి అధ్యక్షత వహించారు. మొత్తం 184 కేసులు పరిష్కరించగా అందులో సివిల్ కేసులు - 04, చెక్ బౌన్సింగ్ కేసు - 01, క్రిమినల్ కేసులు - 47, ఎక్సయిజ్ కేసులు %-% 28, ప్లీ బార్గయినింగ్ ద్వారా రాజీ అయిన కేసులు - 101, మనోవర్తి కేసులు - 03 జరిగినట్లు తెలిపారు. ఈ లోక్అదాలత్ లో మొత్తం రూ. 48,42,526.00/-పరిష్కరించబడినట్లు తెలిపారు. ఈ అదాలత్ లో డివి.వివేకానంద, ఎస్. ధర్మరాజు, బి.శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ అనంతరం ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

రిటైర్డ్ హోంగార్డునకు ఎస్పీ ఘన సత్కారం

విశాలాంధ్ర-టెక్కలి: ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం పై శ్రద్ధ వహించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ కోరారు. జిల్లా హెూంగార్డు విభాగమునకు చెంది, టెక్కలి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు బిడ్డిక అప్పలస్వామి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించి,జ్ఞాపిక అందించి సర్వీస్ ప్రశంసాపత్రం ప్రధానం చేశారు. ఈ నేపధ్యంలో తక్షణ ఆర్థిక చేయూతగా 5000/- రూపాయలు నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేసారు. సుధీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు అంకిత భావంతో నిర్వర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఎటువంటి సహాయం, అవసరం ఉన్న పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యక్తిగత పరమైన ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా కలిసి తెలపాలని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి కెవి రమణ,డిఎస్పీ ఎల్ శేషాద్రి, ఆర్ఎస్ఐ లు రమణ, నీలిమ పాల్గొన్నారు.

బీఆర్ఏ యూలో వేడుకుగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో శనివారం వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుక్కా పగడాలమ్మ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను గౌరవిస్తూ మహిళలు తమ ప్రగతి పయనాన్ని కొనసాగించాలన్నారు. మరో అతిధి నారీశక్తి పురస్కార గ్రహీత పదాల భూదేవి మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులు స్త్రీలకు కల్పించ బడినవిని వాటి సాధనకు అందరి సహకారంతో మహిళలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు వీసీ ఆచార్య కె.ఆర్ రజని మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు సాధికారిత సాధించాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెక్టార్ బిడ్డికి అడ్డయ్య.. రిజిస్ట్రార్ పీలా సుజాత, అధ్యాపకులు, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు సంపూర్ణ ఆరోగ్యం తోనే పరిపూర్ణమైన సమాజ ప్రగతి

జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సమాజంలోని మహిళలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే పరిపూర్ణమైన ప్రగతి సాధించగలమని,మహిళల భద్రతకు జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క మొదటి ప్రాధాన్యతని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా పోలీస్ సిబ్బంది,మహిళా పోలీసులకు జెమ్స్ హస్పిటల్ వారి సౌజన్యంతో ఉచితం మెగా మహిళా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ లాంఛనంగా ప్రారంభించి, జెమ్స్ హాస్పిటల్ వైద్య అధికారులు,సిబ్బందికి వారి సేవలను గుర్తించి జ్ఞాపికలు ఎస్పీ ప్రధానం చేశారు. ఈ క్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది మహిళ పోలీసులకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు మేరకు జిల్లాలో గత వారం రోజులుగా మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కలశాలలు, గ్రామాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శించి బాలికలు, విద్యార్థినిలతో వ్యాసరచన పోటీలు చిత్రలేఖను డిబెట్ కాంపిటీషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు వంటి నిర్వహించి పోలీసులు దైనందన కార్యకలాపాలలో భాగంగా నిత్యం వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి, విజయవంతంగా మహిళ సాధికారత వారోత్సవాల్లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషను పరిధిలో ప్రతి పాఠశాల, కలశాలలు, గ్రామాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శించి బాలికలు, విద్యార్థినిలు, గ్రామీణ మహిళలు కు మహిళల భద్రతకు చేపట్టిన చర్యలను పరిశీలించి, భద్రత ప్రమాణాలు దృష్ట్యా మరింత భద్రత పెంచేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ దినము మార్చి ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో ఉన్న సుమారు 230, మహిళా పోలీస్ సిబ్బంది మరియు జిల్లాలో ఉన్న మహిళ పోలీసులకు జేమ్స్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆయా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు మెరుగైన చికిత్సకు సంబంధించిన సూచనలు సలహాలు వైద్య అధికారులతో అందించడం, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం, వివిధ పోలీసు స్టేషన్ లలో పనిచేస్తున్న మహిళ పోలీసు సిబ్బంది, మహిళ పోలీసులు, మహిళ హెూమ గార్డు లకు కు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కెవి రమణ, డీఎస్పీలు సిహెచ్ వివేకానంద, ఎల్ శేషాద్రి, పైడిపు నాయడు, ఈశ్వరరావు, సత్యనారాయణ, ఎస్సైలు హరికృష్ణ జనార్ధన్, రాము ,సందీప్, ప్రవళిక, లక్ష్మి మహిళా పోలీసులు ,మహిళా పోలీస్ సిబ్బంది, జెమ్స్ హాస్పిటల్ వైద్యా సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిపనులు పారదర్శకంగా జరిగేందుకే సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర -పొందూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాదిపనుల్లో అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు సామాజిక తనికీలు ఉపయోగ పడతాయని ఎస్ ఆర్ పి ఈ. పున్నాయనాయుడు అన్నారు. మండల కేంద్రం పొందూరు పంచాయితీ లో జరిగిన ఉపాధి పనులపై నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. కూలీలకు వేతనాలు అందుతున్నవి లేనివి అర్హులకు జాబ్ కార్డులు అందుతున్నవి లేనివి, పనుల నాణ్యత గుర్తించి అధికారులు నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్. లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్, ఎంపీటీసీలు బి. గిరి., ఏపీలో శ్రీనివాసరావు, డ్. మురళి, డిఆర్పీ , ఈఓ. మోహన్ బాబు గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఆశయాలు కోసం ప్రయాణించిన వ్యక్తి శాంతారాం

- పియూసీచైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర -పొందూరు: సమాజానికి, కళారంగానికి, ఆధ్యాత్మిక రంగాలకు సేవలు అందించాలని ఆశయం తో తన చివరి ఘడియలు వరకు ప్రయాణించిన వ్యక్తి కాళ్లకూరి శాంతారాం అని పియూసీ చైర్మన్, ఏమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామస్తులు, ప్రజాసంఘాలు, కళారంగం సభ్యు లు నిర్వహించిన శాంతారాం సంతాప సభలో మాట్లాడారు. పొందూరు పట్టణానికి కాకుండా మండలానికి తన సేవలను అందించారన్నారు. ఎన్నో గ్రామాల్లో యువత స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుకు శాంతారాం స్ఫూర్తి అని అన్నారు. శాంతారాం లేనిలోటు పొందూరు కు ఎవరూ తీర్చలేనిదన్నారు. శాంతారాం కుటుంబానికి తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సంతాప సభలో టీడీపీ నాయకులు కె. సత్యరావు, మండల పార్టీ అధ్యక్షులు రామ్మో హన్, సర్పంచ్ ఆర్. లక్ష్మీ, ఎంపీ టీసీ బి. గిరి, బి. శంకర్ భాస్కర్, పైడితల్లి అమ్మవారి ఆలయ ట్రస్ట్ సభ్యులు, యంగ్ స్టార్స్ సంస్థ సభ్యులు, ప్రజా సంఘాల సభ్య లు, నాటక రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు తొలి ప్రాధాన్యం

విశాలాంధ్ర-టెక్కలి: కూటమి ప్రభుత్వములో మహిళలకు తొలి ప్రాధాన్యం ఉంటుందని మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ,సహకార, పశుసంవర్ధక,మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు మండలంలో టిడిపి పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల తెలుగు మహిళలకు సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ...మహిళా సాధికారికతకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని,మహిళలను మహాశక్తిగా అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళ సమానత్వం కోసం,సాధికారత కోసం,హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది టిడిపి ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

మహిళా ఔన్నత్యాన్ని కాపాడాలి

మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కుటుంభ సమాజిక వ్యవహారాల్లో మహిళల పాత్ర కీలకమైందని మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి కమీషనర్ మాట్లాడుతు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని వారి ఔనత్యాన్ని కాపాడే బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కేక్ కట్ చేయించారు. 22వ వార్డులో కౌన్సిలర్ కాళ్ళ దిలీప్‌కుమార్ వార్డు పరిధికి చెందిన మండపల్లి స్కూల్ అసిస్టెంట్ వాసంతి పట్నాయిక్, అంగన్వాడీ కార్యకర్తలు కుండల సురేఖ, ఫాతిమ, జ్యోతి, కోమలి తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతినికేతన్ పాఠశాల చైర్మన్ దక్మత క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సురేఖ పట్నాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె సి పూరి, పద్మజ, సునీత, శంకర్, శ్రీధర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.